శివ తత్వాలు

# శబ్బాష్రా శంకరా!

తనికెళ్ళ భరణి

# శబ్బాష్‌రా...శంకరా!

☆

## తనికెళ్ళ భరణి

సౌందర్యలహరి ప్రచురణలు

☆

**Sabbash Ra Sankara**
Sivatathvalu by
© Tanikella Bharani

First published
July 14, 2011

Cover & Book designed by
ramanajeevi@gmail.com

Book Making
Jugashvili

Distributors
All leading book shops

Price
Rs. 50/-

☆

బతుకుని ఉత్సవాన్ని చేసుకుంటూ
‘అన్ని రంగుల్నీ’
తనలో లయించుకునే

ఆత్మబంధువు

ప్రకాష్‌రాజ్ కి

అకారణంగా

-తనికెళ్ళ భరణి

☆

## భోళా బాలాగా...

‘శంకర అంటేనే నాకు
శక్కర లెక్కనె ఉంటదయ్యా
శివునాగ్నైతది... సీమనైత...
శబ్బాష్‌రా... శంకరా!’

ఇదీ కత!

నేను శివసంబంధమైన సాహిత్యం చాలా చదివాను. కొన్ని రాశాను. కానీ ఎక్కడా ఒక ‘యాస’లో శివస్తుతి చేసిన దాఖలా నాక్కనబళ్ళా! మహాకవి ధూర్జటి అన్నట్టు... భాషకీ, ప్రాసకీ యాసకీ వాడు లొంగుతాడా!

అయినా సరే... భక్త సులభుడు కదా! అని... తెలంగాణ యాసలో మొదలెట్టా! ఓ పది రాసి మా బ్రహ్మానందానికి వినిపించాను. శభాషన్నాడు! ఓ పాతిక రాసి కె.విశ్వనాథ్ గారూ... బాలూ ఉన్న సభలో చదివాను. వాళ్ళూ ‘శహభాషే’ అన్నారు. తరవాత ఓ షూటింగ్‌లో సందర్భంలో దర్శకుడు పూరీ జగన్నాధ్‌కి వినిపించా. పులకించిపోయాడు. అక్కణ్ణుంచి ధార మొదలయ్యింది. అంతా అయ్యాక... ప్రకాష్ రాజ్‌కి వినిపించా. కన్ను చెమర్చి నన్ను కావలించుకున్నాడు. అక్కణ్ణుంచి ఏ

ఊరెళ్ళినా గుళ్ళల్లో... సాహితీ సభల్లో... ఓ పదో, పరకో వినిపించడం ఆనవాయితీ అయిపోయింది.

గురువుగారు వేటూరిగారికి వినిపిస్తే...

"తెలుగు సాహిత్యంలో ఇదో కొత్త ధోరణి" అన్నారు. ఆనందం వేసింది. ఇప్పుడాయన లేకపోయినా ఆయన ఆశీస్సు మాత్రం నిరంతరం నా వెంట ఉంటుంది.

గానరూపంగా బాలూకి (అంటే సి.డి. బాలుకీ) పుస్తకరూపంగా ప్రకాష్‌రాజ్‌కీ.. అంకితమిచ్చాను!

"శబ్బాష్‌రా శంకరా!" రాస్తున్న కాలంలో రోజుకొక్కసారన్నా కన్నీటిబిందువులు రాలేవి.

అప్పుడన్నదే-

'కన్నీళ్ళల్లనె బుట్టిన పెరిగినా...
కన్నీళ్ళనే...కాలినా!
ఒక బొట్టన్న... స్ఫటికలింగమైతే...
శబ్బాష్‌రా... శంకరా!'

-తనికెళ్ళ భరణి

# ప్రకాష్ రాజ్

**నన్ను చూసే... మూడో కన్ను!... భరణి**

శబ్బాష్‌రా.. శంకరా వి...డి...వి...డి గానూ చదువుకోవచ్చు. కలిపీ చదువుకోవచ్చు. నీ అవగాహన, అనుభూతులకు అనుగుణంగా వీటితో నీ సంబంధాన్ని ఎలాగైనా నువ్వు కల్పించుకోవచ్చు.

శబ్బాషరా...శంకరా

ఉప్పొంగే ఒక జీవనోత్సాహం!

విరజిమ్మే ఒక చైతన్య గంగ !!

ఏకాంతం... విషాదం...మౌనం.. సంతోషం.. కామం..అన్నీ స్ఫురిస్తాయి.

నీ అనుభవాల్నీ, నీ అవగాహనల్నీ విస్తరింపజేస్తూనే కొన్ని వేల ప్రశ్నల పూలదండ నీ మెళ్ళో వేసి నీముందే నిన్ను నగ్నంగా నిలబెడ్తుంది శబ్బాష్‌రా... శంకరా!

భరణి మాటల్లోనే చెప్పాలంటే తన ఓంకారంతో నీలో వున్న అహంకారాన్ని మసిచేసి పారేస్తాడు.

భరణీ, తన ఫిలాసఫీ నా కెందుకిష్టమంటే అతను మిగతా జ్యోతిష్కుల్లాగా పుస్తకాల్లో నక్షత్రాలు చూపించడు.

మనల్నే చిన్న పిల్లల్ని చేసి నక్షత్రాలను ఆకాశంలోనే చూపిస్తాడు.

# సుద్దాల అశోక్ తేజ

**జబ్బర్‌దస్త్‌గుంది.... ఉస్తాద్!!**

నువ్వు కయిగట్టిన పజ్యాలు -శంకరుని మెడల పాముకు సమజయితే కుత్తికలున్న విసం అమృతమైతది.

గంతెందుకు... శంకరుని మూడో కన్ను నిప్పులకు బదులు కన్నీళ్ళు పెట్టుకుంటది గదే... ఉర్దూలబ్జ్‌ తెలంగాణా తేజ్‌లు మిలాయించి మీగడ తునకల్లెక్క అందించుడు అందరితోనైతాది.

బస్..ఖుషీతో ఫిదా అయితున్నా

గురూజీ... మాండలిక పరిమళాన్ని రసబంధురంగా సహజ సౌహార్ద్రగా అందించడం ఆహోద్భుతం.

# శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం

**ఓం నమశ్శివాయః శివాయ గురవేనమః**

శివుడంటే శుభం కూర్చేవాడు. శంకరుడు భోళా.. అందరికీ వరాలిస్తాడు. కొందరికి ఎక్కువ యిస్తాడు. తానే ఆవహిస్తాడు. ఈ రెండూ పొందిన వాడు మా భరణి.

అందుకే మామూలు మాటల్లో బ్రహ్మాండాన్ని చెప్పాడు. బ్రహ్మాండాన్ని మా మూలు మనిషి ముంగిట దించాడు.

అయినా ఏనుగు, పులుగు, పాము ఏ భాషలో అర్చించాయి ధూర్జటిని,

మావాడిది అలాంటి ఆర్భటిలేని గుండె నైవేద్యం

శభాష్ భరణీ! కార్తికేయుడు శివుడికే ఉపదేశం చేసాడట.

ఈ బాల సుబ్రహ్మణ్యం భరణికి ఆశీస్సులు మాత్రమే యివ్వగలడు.

బావుండు నాన్నా! చిరంజీవ.

# బ్రహ్మానందం

**శబ్బాష్‌రా.. శంకరా!**

అరే! శంకరున్ని శబ్బాష్ అంటానికి మానవ మాత్రునికి ఎంత ధైర్యం కావాలి.

కాకపోతే ఈశ్వరుడు తన మానసపుత్రుడైన తనికెళ్ళ భరణితో శబ్బాష్ అనిపించుకొని మురిసిపోతున్నాడేమో!

మా భరణి మంచి భావుకుడు. భావాంబర వీధి విస్తృత విహారిణి అయిన సరస్వతి అభిమానపుత్రుడు.

ఈశ్వరార్చనా కళాశీలుడు. ఈశ్వర తత్వాన్ని వంట బట్టించుకుని తెలుగు వాళ్ళకు పంచి పెట్టే ప్రయత్నంలో సఫలీకృతుడైన తనికెళ్ళ భరణిని వేటూరి వారు ముద్దుగా అభినవ ధూర్జటి అని పిలవడం సమంజసం.

అలతి అలతి పదంబుల అనల్పార్థ రచన చేసిన తిక్కన గారి మార్గాన్ని తన వైపుకు తిప్పుకున్న కవి, సాత్వికుడు మన భరణి.

తినబోతూ రుచులెందుకు, దిగబోతూ లోతు లెందుకు. శివాపంచామృతాన్ని ఆస్వాదించండి.

గణపతి దేవుడు నీకు బిడ్డ

ఖబరస్తానేమో నీ అడ్డ...!

నీ తత్వాల్ పాడతా-కాళ్ళమీద బడ్డా

శబ్బాష్‌రా... శంకరా !!

పుట్టించేదా బ్రెమ్మసామి

ఇష్ణుమూర్తేమో నడ్పిస్తడా !

నువ్వొకినివెర పండబెట్టెడిది

శబ్బాష్‌రా... శంకరా !!

ఆదా చెంద్రమ నెత్తిమీద

నీలో ఆదానేమో అమ్మాయే !

పూరా జ్ఞానివి నీకు సాటెవరురా

శబ్బాష్‌రా... శంకరా !!

బొందల్ గడ్డల పంటవంట

నీ కన్నంత మంటంట !

నీ ఇల్లూ ఇల్లాల్ సల్లగుంటరట

శబ్బాష్‌రా... శంకరా !!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=217**